విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 09, మార్చి 2023

పేద వివాహానికి ఆర్థికసాయం

విశాలాంధ్ర-శింగనమల: మండల పరిధిలోని రాచేపల్లి గ్రామంలో నివాసం ఉంటున్న సాకేలక్ష్మీదేవి, సాకే శ్రీనివాసులు కుమార్తె అనిత వివాహనికి బుధవారం పదివేల రూపాయిలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాల వివాహాలకు ఆర్థిక సహాయం అందించడం ఎంతో సంతోషకరం, వారి వైవాహిక జీవితం ఆనందంగా సుఖ సంతోషాలతో ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా గ్రామ కమిటీ అధ్యక్షులు వెంకటరమణ, తెలుగుదేశం పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రణయ్ రెడ్డి నియామకంతో సంబరాలు

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర రెడ్డి తనయుడు ప్రణయ్ రెడ్డి వైఎస్ఆర్సిపి యూత్ వింగ్ జోనల్ అధ్యక్షులుగా వైఎస్ఆర్సిపి పార్టీ నియమించడంతో బుధవారం ఉరవకొండలో పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. స్థానిక టవర్ క్లాక్ సమీపంలో కేక్ కట్ చేసి ప్రణయ్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రణయ్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను పొందాలని వారు ఆకాంక్షించారు. నియోజకవర్గ యువజన నాయకులు సింగాడి ధనరాజ్, వడ్ల సలీం, ఉరవకొండ ఉపసర్పంచ్ వన్నప్ప, వీరితో పాటు వైఎస్ఆర్సిపి పార్టీ పట్టణ కన్వీనర్ ఓబులేసు, మాజీ జెడ్పిటిసి సభ్యులు తిప్పయ్య, వైస్ ఎంపీపీ నరసింహులు, రాష్ట్ర నాయకులు బసవరాజు, పార్టీ నాయకులు బసన్న, వసికేరి రమేష్,ఆసిఫ్, టౌన్ బ్యాంక్ అధ్యక్షులు సాదు కుల్లాయి స్వామి, మీరం భాష, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

విడపనకల్లు: మండలంలోని గడేకల్ గ్రామంలో అనంతపురం ,సత్యసాయి, చిత్తూర్, అన్నమయ్య జిల్లాల యువజన విభాగం జోనల్ ఇన్చార్జిగా యువనేత వై.ప్రణయ రెడ్డి నియమితులైన శుభ సందర్భంగా బుధవారం ఎంపీపీ కరణం పుష్పావతి భీమ్ రెడ్డి, జడ్పిటిసి హనుమంతు, వైసీపీ మండల కన్వీనర్ బసన్న, జేసిఎస్ మండల కన్వీనర్ భరత్ రెడ్డి వైకాపా నాయకుడు కరణం భీమిరెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రమేష్, ఎంపీటీసీ ఓబులేష్, సర్పంచులు సుశీల, దేవేంద్ర, వైకాపా నాయకులు హంపయ్య, ఉమా శంకర్, మాధవరెడ్డి, గాజుల చిన్న వెంకటేష్, వరద రెడ్డి, గాజుల పెద్ద వెంకటేష్, గోపాల్, శివలింగ, బద్రి, శివన్న, మాల్యం ఎర్రన్న, జయరాముడు, చిన్న తిమ్మన్న, అశోక్ రెడ్డి, సునీల్ రెడ్డి, సురేష్ యాదవ్, లాలెప్ప, మనోహర్, మహేష్, లాలప్ప పాల్గొన్నారు.

టీడీపీ అభ్యర్థిని గెలిపించుకుందాం

విశాలాంధ్ర-శింగనమల: పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల తెలుగుదేశం పార్టీ ఎం ఎల్ సి అభ్యర్థి భూమి రెడ్డి రామ్ గోపాల్ రెడ్డి గెలుపు కోసం తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు ఆధ్వర్యంలో మండల పరిధిలోని నిదనవాడ, ఆనందరావుపేట గ్రామాలలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి గెలిపించాలని గ్రామ గ్రామాలలో విస్తృత ప్రచారం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ భాస్కర్, వాణిజ్య విభాగం పార్లమెంట్ కార్యదర్శి దేరంగుల శంకరయ్య, రంగస్వామి, బెల్దారిపెద్దన్న, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటు వేసి ఆశీర్వదించండి

విశాలాంధ్ర-విడపనకల్లు: మండలంలోని గడేకల్, డోనేకల్, పొలికి, పాల్తూరు, గాజుల మాల్లాపురం గ్రామాల్లో విడపనకల్ మండలం ప్రజా ప్రతినిధులు మరియు వైకాపా నాయకులు ఆధ్వర్యంలో బుధవారం ప్రతి గడపగడపకు వెళ్లి పట్టభద్రులను వైయస్సార్సీపీ బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి, అఖండ మెజార్టీతో గెలిపించాలని పట్టబద్ర ఓటర్లను అభ్యర్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విడపనకల్ ఎంపీపీ కరణం పుష్పావతి, జెడ్పిటిసి హనుమంతు, వైకాపా మండల కన్వీనర్ బసన్న, జేసీఎస్ మండల కన్వీనర్ భరత్ రెడ్డి, వైకాపా నాయకుడు కరణం భీమిరెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రమేష్, ఎంపీటీసీ ఓబులేష్, సర్పంచులు సుశీల, దేవేంద్ర, బ్యాలారాణీ రాజశేఖర్, వైకాపా నాయకులు హంపయ్య, ఉమా శంకర్, మాధవరెడ్డి, గాజుల చిన్న వెంకటేష్, వరద రెడ్డి, గాజుల పెద్ద వెంకటేష్, గోపాల్, శివలింగ, బద్రి, శివన్న, మాల్యం ఎర్రన్న, జయరాముడు, చిన్న తిమ్మన్న, అశోక్ రెడ్డి, సునీల్ రెడ్డి, సురేష్ యాదవ్, లాలెప్ప, మనోహర్, మహేష్, లాలప్ప, కావలి వెంకటేష్, శంకర్ గౌడ్, వన్నారెడ్డి తదితరులు నిర్వహించారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ మండల కేంద్రంలోని శ్రీ వాణి విద్యా నికేతన్ పాఠశాలలో దివంగత మాజీ ఎమ్మెల్యే వశికేరి గోపీనాథ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం శాంతారామ్ ఆసుపత్రి వారి సౌజన్యంతో నిర్వహించిన వైద్య శిబిరాన్ని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర రెడ్డి ప్రారంభించారు. ట్రస్ట్ చైర్మన్ వసకేరి రమేష్ బాబు, వైస్ చైర్మన్, వసికేరి మల్లికార్జున వజ్రకరూరు జడ్పిటిసి సభ్యులు తేజేశ్వరి ఆధ్వర్యంలో ఈ ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడం హర్షనీయమన్నారు. సర్పంచ్ లలిత, మాజీ జెడ్పిటిసి సభ్యులు తిప్పయ్య, వైసీపీ పట్టణ కన్వీనర్ సి. ఓబులేసు ఎంపీపీ, వైస్ ఎంపీపీ నరసింహులు ఉరవకొండ ఉప సర్పంచ్ వన్నప్ప, కురుబ సంఘం నాయకులు వసకేరి లింగమూర్తి, శివప్రసాద్, వాణి విద్యా నికేతన్ కరస్పాండెంట్ రఘు రాములు, శ్రీలక్ష్మి, ట్రస్ట్ ట్రెజరర్ మహేష్, మండలంలోని ఎంపీటీసీ సభ్యులు వార్డు సభ్యులు వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు పాల్గొన్నారు

వైసీపీ ప్రభుత్వానికి చమరగీతం పాడండి

విశాలాంధ్ర-బొమ్మనహాల్: త్వరలో జరగనున్న పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎన్నికలలో వైకాపా ప్రభుత్వానికి చమర గీతం పాడాలని

దర్గాపొన్నూరు మాజీ సర్పంచ్ కేశప్ప పట్టభద్రులకు పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని దర్గా హొన్నూరు గ్రామంలో స్థానిక టిడిపి నాయకులతో కలిసి పట్టబద్రుల ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. టిడిపి అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. నాయకులు ఆనంద్, వి ఎల్ రామాంజనేయులు, పొన్నూరు స్వామి, ముక్కన్న, నాగరాజు, రామస్వామి, రఫీ, నాగప్ప పాల్గొన్నారు.

లోకో పైలట్ గల్లంతు

విశాలాంధ్ర-గుంతకల్లు: పట్టణంలోని మోదీనాబాద్‌లో నివాసం ఉంటున్న అసిస్టెంట్ లోకోపైలేట్ అంకిత కారేకర్ తన స్నేహితులు దేవేంద్ర యాదవ్, బాలక్రిష్ణ తివారిలతో కలిసి వెస్ట్ రైల్వే స్టేషన్ వద్ద హంద్రీనీవా కాలువలో ఈతకు వెళ్లారు. నీటలో దిగిన కొద్దిసే పటికే ముగ్గురు కొట్టుకు పోయారు. అటుగా పోతున్న హమా లీలు ఆర్తనాదాలు చేస్తున్న అరుపులు విని తాళ్ల సాయంతో దేవేంద్రనాయక్, బాలకృష్ణ తివారిలను కాపాడారు.

వ్యక్తిపై హత్యాయత్నం

విశాలాంధ్ర-రాయదుర్గంటౌన్: రాయదుర్గం మండలంలోని మల్లాపురం తండా గ్రామానికి చెందిన సురేష్ నాయక్ పై అదే గ్రామానికి చెందిన ఈశ్వర్ నాయక్, బాలకృష్ణ నాయక్, లచ్చా నాయక్, కిష్టా నాయక్, విజయ నాయక్, నాగేంద్ర నాయకులు సురేష్ నాయక్ ఇంటి వద్దకు వెళ్లి హోలీ పండుగ సందర్భంగా రంగు చెల్లె విషయంలో గొడవపడి పాత కక్షలు మనసులో ఉంచుకొని సురేష్ నాయక్ ఇంటి వద్ద వెళ్లి సురేష్ నాయక్ ను కట్టెతో తలపై కొట్టి కాళ్లతో తన్ని హత్యాయత్నానికి పాల్పడ్డారు. ఈ విషయాన్ని గమనించిన ఇరుగుపొరుగు మరియు కుటుంబ సభ్యులు అపస్మారక స్థితిలో పడి ఉన్న సురేష్ నాయక్‌ని మోటార్ సైకిల్ సహాయంతో రాయదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయంపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

పీడీఎఫ్ అభ్యర్థులను గెలిపించండి...

విశాలాంధ్ర-రాయదుర్గం రూరల్: పట్టభద్రుల ఎమ్మెల్సీ పోతుల నాగరాజుని గెలిపించాలని సిపిఐ తాలుకా కార్యదర్శి ఎం. నాగార్జున పేర్కొన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేఖర్లతో ఆయన మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలు నీటి మీద రాతలుగా మారాయన్నారు. గత పాదయాత్రలో వైసిపి అధికారంలోకి వస్తే ఆరు నెలలులోపు సిపిఎస్ రద్దు చేస్తామని, ప్రస్తుతం ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చెప్పారని, ఇప్పుడేమో జిపిఎస్ అంటున్నారన్నారు. ఓపిఎస్ గురించి మాట్లాడిన పాపాన పోలేదని, డీస్సీ కూడా పెట్టలేదని, కాంట్రాక్ట్ ఉద్యోగులను

రెగ్యులర్ కూడా చేయలేదన్నారు. ప్రతి సంవత్సరం జనవరి నెల జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేదని, ఇలా చెప్పిన మాటలు నీటి మీద రాతలుగా మారాయన్నారు. ఉపాధ్యాయ పట్టభద్రుల ఎమ్మెల్సీఅభ్యర్థుల గెలుపు కోసం ఊవిళ్ళూరుచున్నారు. కానీ శాసనమండలిలో ఉద్యోగులు ఉపాధ్యాయ సమస్యలపై ప్రశ్నించే పిడిఎఫ్ అభ్యర్థులు గెలవకూడదనే ధ్యేయంతో అధికార పార్టీ హడావుడి చేస్తున్నదన్నారు. సిపిఐ నాయకులు గురు స్వామి, సహాయ కార్యదర్శి నరసింహులు, తిప్పేస్వామి, నిరంజన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కూడేరు: పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థుల కత్తి నరసింహారెడ్డి, పోతుల నాగరాజును గెలిపించాలని మంగళవారం సిపిఐ నాయకులు కూడేరు కుదరకుంట నారాయణపురం, చోలసముద్రం గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ తాలూకా కార్యదర్శి మల్లికార్జున, సిపిఐ మండల కార్యదర్శి నారాయణమ్మ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు రమణ తదితరులు పాల్గొన్నారు

శింగనమల: పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గానికి పిడిఎఫ్ (ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్) మరియు 198 కి పైగా ఉద్యోగ ఉపాధ్యాయ ప్రజాసంఘాల మద్దతుతో పోటీ చేస్తున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజును అధిక మెజార్టీతో గెలిపించాలని బుధవారం స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్ టి యు)యాదవ సంఘం నాయకులు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎస్ టి యు నాయకులు

శివారెడ్డి, వి. రామకృష్ణ, శింగనమల రామాంజనేయులు, నాగభూషణ, ఆదినారాయణ, యాదవ సంఘం నాయకులు పామిడి ఓబులేసు పాల్గొన్నారు.

మహిళా సాధికారతకు చేయూతనివ్వని చేతకాని ప్రభుత్వాలు

ఏపీ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మావతి   జిల్లా వ్యాప్తంగా ఘనంగా అంతర్జాతీయం దినోత్సవం

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్: అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో మహిళా సాధికారతకు చేయూత నివ్వకుండా చేతకాని ప్రభుత్వాలు పాలనసాగిస్తున్నాయని ఎపి మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మావతి పేర్కొన్నారు.మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు.కామ్రేడ్ నీలం రాజశేఖర రెడ్డి భవన్ ప్రాంగణంలో ముందుగా మహిళా సమాఖ్య జెండాను ఆవిష్కరించారు. నగర అధ్యక్షురాలు జానకి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మావతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.జిల్లా వ్యాప్తంగా మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మీడియతో మాట్లాడుతూ మహిళలకు అన్ని విధాలా స్వేచ్ఛాయుత వాతావరణం కల్పించాలని మహిళా కార్మికుల పనిగంటలు తగ్గించేందుకు దివంగత క్లారా జెట్కిన్ ఆనాడే ఉద్యమించిందని గుర్తు చేశారు. కామ్రేడ్ క్లారా స్ఫూర్తితో రాష్ట్రంలోని ప్రతి మహిళా తమ హక్కుల కోసం ఉద్యమించాన్నారు. మహిళల సాధికాత కోసం అసువులు బాసిన మహిళా నేతలను జ్ఞాపకం చేసుకునేవిధంగా వాడ వాడలా మహిళా దినోత్సవాన్ని జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. నేటి పాలకులు మహిళలకు ప్రత్యేక చట్టాలు ఏర్పాటు చేశారేగాని వాటిని అమలు చేయడంలో ఆయా ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని దుయ్యబట్టారు. ఎపి లో మద్యం ఏరులై పారుతోందని పేద మధ్యతరగతి కుటుంబాల రక్తాన్ని సిఎం జగన్ జలగలా పీల్చుతున్నాడని విరుచుకు పడ్డారు.మహిళల రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మహిళా చట్టాలను పటిష్టంగా అమలుపరచాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో సంపూర్ణ మద్య నిషేధం అమలు కోసం మహిళలందరూ సంఘటితమై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఏపీ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు పార్వతీ ప్రసాద్,నగర కార్యదర్శి కుర్షిద, సమాఖ్య ప్రతినిధులు కమ్మక్క,యశోదమ్మ, కుళ్లాయమ్మ, ప్రమీల, శారద,వెంకటలక్ష్మి, నాగమణి, నల్లమ్మ,అశ్విని, రజియా, ప్రమీల, జ్ఞానేశ్వరి, మహబ్బ, నాగమ్మ ,ముత్యాలమ్మ, గంగులమ్మ పాల్గొన్నారు.

అనంతపురం అర్బన్: రూరల్ మండల పరిధిలోని ఐ.జి.నగర్ శాఖలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాప్తాడు నియోజకవర్గ కార్యదర్శి గౌని శారద మహిళా సమాఖ్య జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శారద మాట్లాడుతూ ముందుగా నియోజక వర్గం మహిళలందరికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా మహిళలు అన్ని రంగాల్లోనూ ముందంజలో ఉన్నారని అయితే ఎపి లో మహిళా సాధికారత పూర్తిగా లోపించిందని విమర్శించారు. సీపీఐ శాఖ కార్యదర్శి అంకె అక్కులన్న, సహాయ కార్యదర్శులు పాండు, విజయ్, మహిళా నాయకురాళ్ళు సుధామణి, చౌడమ్మ, ఖైరూన్, సుమిత్రమ్మ, శ్రావణి, కవిత, హిమాంభి, అలివేలు, పాల్గొన్నారు.

ఉరవకొండ: అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని బుధవారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సంఘం నాయకులు వన్నూరమ్మ, నూర్జహాన్ మాట్లాడుతూ సమాజంలో పురుషులతో పాటు స్త్రీలకు సమాన హక్కులు కల్పించాలని చట్టసభలలో 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నారు. మహిళా సంఘం నాయకులు అరుణ,నాగవేణి లక్ష్మి, సాకమ్మ ,హంపక్క పాల్గొన్నారు.

బొమ్మనహాళ్: మండలంలోని బొల్లనగుడ్డం గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం లో బుధవారం వైద్యాధికారి సఫియా సుల్తాన్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది గ్రామ ప్రజలతో కలిసి అంతర్జాతీయ మహిళా దినోత్సవం పై పూ ర వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. మహిళల చట్టాలు, మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ హెచ్‌పి భార్గవి, ఆరోగ్య కార్యకర్త గోవర్ధన్, ఏఎన్ఎం అరుణ కుమారి, ఆశా వర్కర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

గుంతకల్లు : దేశంలో ఈనాటికి మహిళలకు స్వేచ్ఛ లేదని ఎన్ని చట్టాలు తీసుకొచ్చిన ఈ అఘాయిత్యాలు మహిళలపై జరుగుతూనే ఉన్నాయని అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా హక్కుల సాధనకై రాబోయే తరాల మహిళలకు రక్షణగా నిలుద్దామని ఏపీ మహిళా సమైక్య నియోజవర్గం కార్యదర్శి రామాంజనమ్మ మహిళలకు పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని సిపిఐ పార్టీ ఆవరణంలో ఏపీ మహిళా సమైక్య ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా వేడుకలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమాన్ని నియోజవర్గం కార్యదర్శి రామంజినమ్మ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఏపీ మహిళ సమైక్య జెండా పథకాన్ని ముఖ్య అతిథులు సిపిఐ 26 వార్డు కౌన్సిలర్ బోయలక్ష్మి ఆవిష్కరించారు. ముఖ్య అతిథులు సిపిఐ నియోజవర్గం కార్యదర్శి బి.మహేష్, సిపిఐ పట్టణ కార్యదర్శి గోపీనాథ్, సిపిఐ మండల కార్యదర్శి రాము రాయల్ ఏపీ మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శి శాంతమ్మ ,గుత్తి మండల కార్యదర్శి మహమూద ,పట్టణ మహిళా సభ్యులు సబీనా శశికళ, రేణుక ,అక్షయ ,సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ ఎం డి గౌడ్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి రామాంజనేయులు, ఏఐటియుసి మండల కార్యదర్శి ఈశ్వరయ్య, ప్రజానాట్యమండలి జిల్లా ఉపాధ్యక్షులు పిసి కుల్లాయప్ప, సిపిఐ నాయకులు మల్లయ్య ,పుల్లయ్య,ఏఐఎస్ ఎఫ్ నియోజికవర్గం ఆర్గనైజింగ్ కార్యదర్శి వినోద్ ,ఏఐఎస్ ఎఫ్ పట్టణ కార్యదర్శి చంద్ర,పట్టణ నాయకులు అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం వైద్యం: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి శ్రీ సత్య సాయి జిల్లా శాఖ బుధవారం బుక్కపట్నం లో ప్రైమరీ హెల్త్ సెంటర్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని అత్యవసరమందులను రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ మెంబెర్ బయారెడ్డి దంపతులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా కార్యదర్శి జి.బి విశ్వనాథ్ హాస్పిటల్ సూపర్వైజర్ రామ్మోహన్, హెల్త్ ఎడ్యుకేటర్ విజయ్,, మురళి, సాంబశివమ్మ, సూపర్వైజర్ శాంతి, రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ బి. రమేష్, గ్రామమహిళలు పాల్గొన్నారు.

విడపనకల్లు: మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగాలని ఆర్డిటి ఎస్టిఎల్ వసంత అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన ఎస్సీ కాలనీ నందు బుధవారం ఆర్డిటి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళాదినోత్సవం కార్యక్రమంలో సి ఓ యశోద, హెడ్ కానిస్టేబుల్ మగ్బాభాషా, కానిస్టేబుల్ మంజునాథ్, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయురాలు శశికళ, ఆర్డిటి లీడర్స్ ఎంబి చన్నరాయుడు, గ్రూప్ ప్రతినిధులు సువర్ణ, సరస్వతి, సి బి టి లు, గడేకల్లు భీమలింగ, సుంకన్న, ఓంకారి, గ్రూప్ సభ్యులు పాల్గొని మాట్లాడారు. విద్య ఒక్కటే మహిళలకు ఆయుధమని, ప్రతి మహిళ తమ బిడ్డలను విద్యావంతులుగా తీర్చిదిద్దాలన్నారు. విద్యతోనే ఏదైనా సాధించవచ్చని సూచించారు.

కూడేరు: మండల కేంద్రంలోని కూడేరులో మంగళవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జండా ఆవిష్కరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళ కార్యదర్శి నారాయణమ్మ, సిపిఐ తాలూకా కార్యదర్శి మల్లికార్జున, జిల్లా కమిటీ సభ్యులు రమణ తదితరులు పాల్గొన్నారు.

బ్యూరో-అనంతపురం: అనంతపురము జిల్లా ఎన్జీవో హోంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు బుధవారం ఘనంగా జరిగినది. వేడులకు ముఖ్య అతిథులుగా జిల్లా నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ లలితకుమారి ,జిల్లాట్రెజరీ అధికారి శ్రీమతి సరళా కుమారి ,జిల్లా నోడల్ అధికారి (ఫామిలీ ఫీజిషన్) శ్రీమతి సుజాత ,అడ్వకేట్ శ్రీమతి శైలజ ,జిల్లా టిబి కంట్రోల్ ఆఫీసర్ శ్రీమతి అనుపమ జేమ్స్ ,డిస్ట్రిక్ కోఆర్డినేటర్ అఫ్ హాస్పిటల్ సర్వీసెస్ శ్రీమతి కృష్ణవేణి ,నర్సింగ్ సూపరెండెంట్ (గ్రేడ్ 1)శ్రీమతి మంజుల , రాష్ట్ర ఎన్జీవో ఉపాధ్యక్షులు జె.మాధవ ,జిల్లా ఎన్జీవో అధ్యక్షులు బి.చంద్రశేఖర్ రెడ్డి,జిల్లా కార్యదర్శి డి.చంద్రమోహన్,రాష్ట్ర వుమన్ వింగ్ ఉపాధ్యక్షురాలు శ్రీమతి రాజేశ్వరి ,జిల్లా ఎన్జీవో వుమన్ వింగ్ చైర్మన్ ఎస్.జమీలా బేగం,జిల్లా సహాధ్యక్షులు బి.వెంకటేష్ బాబు,జిల్లా కోశాధికారి డి.బషీర్ అహ్మద్,జిల్లా ఉపాధ్యక్షులు కుల్లాయిస్వామి ,జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, జిల్లా జాయింట్ సెక్రటరీ శోభ నగర అధ్యక్షులు ఎం.మనోహర్ రెడ్డి అధికసంఖ్యలో మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు .

పసుపు కుంకుమలు లేకుండా చేసిన చరిత్ర వైసీపీది

విశాలాంధ్రబ్యూరో-అనంతపురం: తనలాంటి ఎంతోమంది మహిళలకు పసుపు కుంకాలు లేకుండా చేసిన చరిత్ర వైసిపి నాయకులది అని మాజీ మంత్రి పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆమె ఉద్వేగ భరితంగా మాట్లాడారు. అనంతపురంలోని కళ్యాణదుర్గం బైపాస్ లో ఉన్న రజాక్ ఫంక్షన్ హాల్లో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాలకు చెందినటువంటి ముఖ్యమైన మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మాజీ మంత్రి పరిటాల సునీతను మహిళా నాయకురాళ్లు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ మహిళలు ఈరోజు అన్ని రంగాల్లో రాణించడం సంతోషంగా ఉందన్నారు. మహిళలకు ఆ రోజుల్లోనే సమాన ప్రాధాన్యం ఇవ్వాలని వారికి సింహభాగం ఫలాలు అందే విధంగా చేసిన నాయకుడు ఎన్టీఆర్ అని అన్నారు ఆ తర్వాత తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు కూడా మహిళలకు అధిక ప్రాధాన్యమిస్తూ వచ్చారన్నారు. ఇటీవల వైసిపి ఆకతాయిలు పరిటాల రవి పై అనుచిత వ్యాఖ్యలు చేయడం పట్ల పరిటాల సునీత తీవ్రంగా స్పందించారు. కొందరు పరిటాల రవి గురించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని అసలు ఆయన గురించి ఏం తెలుసని అలా

మాట్లాడుతున్నారో చెప్పాలన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉంటేనే మహిళలకు న్యాయం జరుగుతుందని అన్నారు. మహిళా లోకం ఇప్పటికైనా వాస్తవాలు గ్రహించాలని పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి

www.visalaandhra.com

కర్నూలు, గురువారం 09, మార్చి 2023

శరవేగంగా సాగుతున్న సబ్ స్టేషన్ నిర్మాణ పనులు

విశాలాంధ్ర-అగళి : మండలపరిధిలోని రామనపల్లి గ్రామసమీపంలో నిర్మిస్తున్న 33/11కేవి సబ్ స్టేషన్ పనులు శరవేగంగా సాగుతున్నాయని, లో ఓల్టేజ్ సమస్య ను తీర్చడానికి ట్రాన్సకో ఎఇ శ్రీనివాస్ బాబు ప్రత్యేక కృషి చేస్తున్నారు. మండలం లో రామనపల్లి తోపాటు ఇనగలూరు గ్రామం లో సబ్ స్టేషన్ లు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపగా రామనపల్లి దగ్గర సబ్ స్టేషన్ నిర్మాణానికి 4 కోట్లు నిధులు మంజూరైనాయి. గత నెల ఫిబ్రవరి 3 న నిర్మాణానికి భూమిపూజ చేసిన విషయం తెలిసిందే. నిర్మాణం యుద్ధప్రాతిపాదికాన చేస్తున్నారు. దీంతో మండలంలో లో ఓల్టేజ్ సమస్య ఉత్పాన్నమై రైతులు సాగు చేసిన పంటలు ఎండిపోకూడదన్న ఉద్దేశ్యం తో ట్రాన్సకో ఎఇ శ్రీనివాస్ బాబు ముందస్తు చర్యలు చేపట్టారు.

పీడీఎఫ్ అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర-హిందూపురం: పట్టణంలోని ఎంజీఎం గ్రౌండ్ మైదానంలో ఏఐటియుసి కార్మిక సంఘం నాయకులు, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నర్సింహారెడ్డిని, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజును గెలిపించాలని వాకర్స్ కు కరపత్రాలు పంపిణీ చేసి ఓటును అభ్యర్థించారు.ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల, నిరుద్యోగుల సమస్యలపై పోరాడే ఉద్యమ నాయకులను గెలిపించాలని వారు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు కనిశెట్టిపల్లి వినోద్ కుమార్, సీనియర్ నాయకుల కృష్ణ , ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, హిందూపురం పట్టణ ఏఐటియుసి కార్యదర్శి మారుతి రెడ్డి, పట్టణ నాయకులు నారాయణరెడ్డి, ఆది, లక్ష్మీనారాయణ తోపాటు పాల్గొన్నారు.

పెనుకొండ: నగర పంచాయతీ నందు బుధవారం పిడిఎఫ్ అభ్యర్థులు అయిన టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డి నీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజుకు ఓటు వేయాలని ఉపాధ్యాయులను పట్టభద్రులను ఓట్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు నాయకుడు సుధాకర్, యుటిఎఫ్ నాయకులు సుధాకర్, నారాయణస్వామి తదితరులు పాల్గొని విస్తృత ప్రచారం నిర్వహించారు.

ఆర్వో వాటర్ ప్లాంట్ వితరణ

విశాలాంధ్ర-కదిరి: బస్టాండ్ లో సామాన్య ప్రయాణికులకు తాగునీటి సౌకర్యార్థమై మంచినీటి శుద్ధి పరికరాన్ని నల్లచెరువు వాసి పాలెం సుధాకర్ వితరణ చేశారు. తన తండ్రి రిటైర్డ్ టీచర్ గంగన్న జ్ఞాపకార్థము వేసవి కాలన్ని దృష్టిలో ఉంచుకుని సుధాకర్ వాటర్ కూలర్ ఇవ్వడము హర్షించదగ్గ విషయమని డిపో మేనేజర్ మైనుద్దీన్ తెలిపారు బస్టాండ్ కంట్రోలర్ ఉత్తన్న, ట్రాఫిక్ సూపర్వైజర్ సుబ్బయ్య పాల్గొన్నారు.

పరామర్శ

విశాలాంధ్ర-నల్లచెరువు రూరల్: మండల పరిధిలోని గొర్లవాండ్ల పల్లి వైకాపా నాయకుడు రొద్దం సూర్యనారయణ రెడ్డి సతీమణి బ్రెయిన్ టూమర్ తో బాధ పడుతున్న విషయం తెలుసుకున్న కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పీవీ. సిద్దారెడ్డి వారి స్వగృహం కు వెళ్లి పరామర్శించి ఆరోగ్య విషయం పై అరా తీశారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ రమణా రెడ్డి, వైస్ ఎంపీపీ నారాయణ స్వామి, డైరక్టర్ చంద్రారెడ్డి తదితులున్నారు.

నల్లచెరువు రూరల్: మండల పరిధిలోని బంద్రేపల్లిలో వైకాపా కార్యకర్త చిన్నపరెడ్డి గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పీవీ. సిద్దారెడ్డి బుధవారం మృతుని స్వగృహానికి వెళ్లి భౌతికాయానికి పూల మాలలు వేసి నివాళలర్పించి, తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ రమణారెడ్డి, వైస్ ఎంపీపీ నారాయణ స్వామి, సర్పంచులు రమణారెడ్డి, కృష్ణా రెడ్డిలున్నారు.

మహాజనసభ సమావేశం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని టౌన్ బ్యాంక్ వారి మహాజన సభ సమావేశమును మార్కెట్ వీధిలో గల శ్రీ పద్మశాలీయ కళ్యాణ మండపంలో ఈనెల 25వ తేదీ శనివారం ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు చైర్మన్ బందారు ఆదినారాయణ, సభ్యులు వాయల్పాడు ఇ నాయతుల్లా, చుక్కలూరు రమేష్, కార్యదర్శి సుధీర్ నాథ్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున సభ్యులందరూ కూడా సకాలంలో పాల్గొని సమావేశమును విజయవంతం చేయాలని కోరారు.

అన్నదానం

విశాలాంధ్ర-యాడికి: శివలక్ష్మి చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించిన రాతిదూలం పోటీలకు విచ్చేసిన రైతులకు అన్నదానం నిర్వహించారు. యాడికి మండల కేంద్రంలో బుధవారం రాతిదూలం లాగుడు పోటీలు విక్షించడానికి చుట్టుపక్కల గ్రామాల నుండి విచ్చేసినటువంటి వేలాది మంది రైతులకు యాడికి మండల వైసిపి నాయకులు బాలా రమేష్ బాబు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

శేష వాహనంపై ఖాద్రీశుడు

విశాలాంధ్ర-కదిరి: పట్టణంలో స్వయంభువుగా వెలసిన ఖాద్రీ లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు ఏటా ఫాల్గుణ మాసంలో ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ పక్షం రోజుల్లో శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామి శ్రీదేవి, భూదేవి సమేతంగా రోజుకో అవతారంలో భక్తులకు దర్శనం ఇస్తారు.ఇందులో భాగంగా శేష వాహనంపై విశేష అలంకారంలో తిరుమాడ వీధులలో విహరిస్తూ భక్తులకు దర్శనం ఇచ్చారు.స్వామీ వారి దర్శనం కోసం భక్తులు ఉదయం నుండి పెద్ద ఎత్తున బారులు తీరారు.సుదూర ప్రాంతాల నుండి విచ్చేసిన భక్తుల కాలక్షేమం కోసం ఆలయంలో వగలు రాత్రి సమయాలలో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.రాత్రి తిరుమాడ వీధులలో విహరిస్తూన్న పల్లకి

ముందు భక్తులు భక్తి గీతాలు ఆలపిస్తూ కాయా కర్పూరం ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఈకార్యక్రమానికి ఉభయ దారులుగా యాదాలం శంకర్ శెట్టి వీరి కుమారులు యాదాలం శ్రీనివాసులు,బాలాజీ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ జరిపిటి గోపాలకృష్ణ, ఆలయ కార్య నిర్వహణాధికారి పట్టెం గురు ప్రసాద్, పాలక మండలి సభ్యులు, పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాలలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా డి.ఎస్.పి భవ్య కిషోర్ ఆధ్వర్యంలో పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

అవార్డు ప్రజలకే అంకితం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: మనం ఫౌండేషన్-హైదరాబాద్ వారిద్వారా వచ్చిన"వరల్డ్ గోల్డ్ హుమని టేరియన్ ఉమెన్ అవార్డు..2023" పేద ప్రజలకే అంకితం చేస్తున్నానని మెహర్ బాబా ఆశ్రమ నిర్వాహకురాలు పి. సుజాత పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం వారు మాట్లాడుతూ జిల్లా వినియో గదారుల గౌరవ అధ్యక్షులు, ఉద్యమకర్త, అనంతపురం లైన్స్ క్లబ్ కార్యదర్శి, త్యాగరాజ సంగీత సభ ఉపాధ్యక్షులు.. కంబదూరి షేక్ నబి రసూల్ నా సేవలను గుర్తించి, మనం ఫౌండేషన్ వారికి సమాచారాన్ని అందించడం జరిగిందన్నారు. తదుపరి మెహర్ బాబా సభ్యులు, వివిధ స్వచ్ఛంద సేవా సంస్థలు, పట్టణ ప్రజలు, బంధుమిత్రులు తదితరులు సుజాతకు ప్రత్యేకంగా కృతజ్ఞతలను తెలుపుతూ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

విశాలాంధ్ర-రొళ్ల: మండల పరిధిలోని జి.ఎన్ పాళ్యం గ్రామంలో ఆర్డీటి ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గ్రామ పురవీధుల గుండా మహిళలు పురుషులతో కలిసి పలు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆడపిల్లలను అన్ని రంగాలలో ముందుకు రాణించే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని తెలియజేశారు. మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు ఆట పోటీలు నిర్వహించి పోటీలలో గెలుపొందిన వారికి మొదటి, రెండవ, మూడవ బహుమతులను వెల్ఫేర్ అసిస్టెంట్ నీలిమ సెక్టర్ టీమ్ లీడర్ సూర్యనారాయణ చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ హరికృష్ణ, ఎంపీటీసీ లింగరాజు, కమ్యూనిటీ ఆర్గనైజర్ మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తచెరువు: మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించాలని డీఈవో మీనాక్షి తెలిపారు. కొత్తచెరువులోని అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఆర్డిఎస్ కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, ఆర్ డి టి ఏ టి ఎల్ సుధాకర్, డాక్టర్ రాధా వరలక్ష్మి, దివ్యశ్రీ సిబ్బంది పాల్గొన్నారు.

పెనుకొండ: పట్టణంలోని ఎమ్మెల్యే శంకర్నారాయణ కార్యాలయం నందు బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మొదటగా ఎమ్మెల్యే సతీమణి జయ లక్ష్మమ్మ ఆధ్వర్యంలో మండల పరిధిలో ఉన్న మహిళా ప్రజా ప్రతినిధులు, మహిళా ఉద్యోగులు విచ్చేసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

ధర్మవరంటౌన్: మహిళలకు విలువ ఇచ్చినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని ఆర్ డి టి ఎల్ శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం మండల పరిధిలోని గొట్లూరు, పోతుకుంట, పోతుల నాగేపల్లి గ్రామాలలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం గ్రామ మహిళా సంఘ సభ్యులు, లీడర్లు, పురుషులు, సంస్థ యొక్క సిబ్బంది, యువర్ ఫౌండేషన్ సభ్యులు పోలా ప్రభాకర్, పోతుకుంట గ్రామ సర్పంచ్ పాల్గొని ర్యాలీలు నిర్వహించారు. అధిక సంఖ్యలో గ్రామ ప్రజలతో పాటు ఆర్డిటి సిబ్బంది, స్వచ్ఛంద సేవా సంస్థలు, తదితరులు పాల్గొన్నారు.

నల్లమాడ: మహిళలు విద్య,వైద్య, సామాజికంగా, ఆర్థికంగా మహిళలు సాధికారతను సాధించాలి పీడి రంగయ్య, ఎంపి మాస్, సీఈఓ కళామని పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రము లోని మండల సమాఖ్య కార్యాలయంలో ఏపి మాస్ ఆధ్వర్యంలో అంత అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పీడితో పాటు ప్రాజెక్ట్ డైరెక్టర్ కెయన్ నర్సయ్య, డీపీఎం రామ్మోహన్, ఏపిం జయంతి, వ్యవసాయాధికారి సునిత,అంగాన్ని వాడి సూపర్ వైజర్ గంగాదేవి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచాన్ని మార్చగలిగే శక్తి 'స్త్రీలకు మాత్రమే ఉందన్నారు. ఈ కార్యక్రమం లో ఏపి మాస్ సిబ్బంది రాజశేఖర్ రెడ్డి, సీఈఓ నర్సింహులు పాల్గొన్నారు.

ధర్మవరంటౌన్: మహిళలను గౌరవించినప్పుడే సమాజం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని 25 వ వార్డు కౌన్సిలర్ మేడాపురం వెంకటేశ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సచివాలయంలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా సచివాలయ సిబ్బంది నడుమ కేక్ కట్ చేసి, అక్కడ ఉన్నటువంటి మహిళా ఉద్యోగులకు శుభాకాంక్షలు వారు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నేడు అన్ని రంగాలలో పురుషులతో పాటు మహిళలు కూడా ముందంజలో ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరంటౌన్: జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ, సత్యసాయి జిల్లా వారు ధర్మవరం పట్టణంలో బుధవారం ర్యాలీను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ముఖ్య శిక్షకులు జగన్నాథ్ రెడ్డి ఈ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలందరూ ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి రోజు యోగ, సైక్లింగ్ మరియు నడవడం (వాకింగ్) లాంటి వ్యాయామాలు చేయడం వల్ల మహిళలందరూ చాలా ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఎప్పుడైతే మహిళలందరూ ఆరోగ్యంగా ఉంటారో వారి యొక్క కుటుంబం కూడా చాలా ఆరోగ్యంగా ఉంటుందన్నారు. ఈ ర్యాలీలో దాదాపు 50 మంది దాకా విద్యార్థులు పాల్గొన్నారు.

గోరంట్ల: అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శ్రీజ మహిళా మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ ఆధ్వర్యంలో గోరంట్ల మండల పరిధిలో గల వెంకటరమణ పల్లి గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 36 మంది మహిళలు పాల్గొన్నారు, మహిళా దినోత్సవం సందర్భంగా ఆటల పోటీలు నిర్వహించారు. మహిళలకు మ్యూజికల్ చైర్స్, స్పూన్ గేమ్, బెలూన్ గేమ్ గేమ్స్ నిర్వహించి విజేతలకు చీరలను పంపిణీ చేశారు. అలాగే మహిళలు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు జరిపినందుకు గాను ఎంతో సంతోషంగా ఉందన్నారు. గెలుపొందిన వారికి సీ.ఎం.ఆర్. తిరుపతి షాపింగ్ మాల్ సౌజన్యంతో వారు అందించిన బహుమతులను ఏరియా మేనేజర్ మునికృష్ణ సార్ , సూపర్వైజర్స్ నారాయణస్వామి, విజయ్ కుమార్, రమేష్, హరికృష్ణ కలిసి వారికి శారీలను అందజేసారు. ఇందులో మహిళలు శ్రీజ మహిళా మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ కి ధన్యవాదములు తెలియజేశారు. సీ.ఎం.ఆర్. షాపింగ్ మాల్ వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించండి

విశాలాంధ్ర - అగళి : 13న జరగనున్న పట్టబదుల ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రశాంతగా జరగడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని తాహసిల్దార్ జిలాని తెలిపారు. స్థానిక ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాతశాలలో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. మండల వ్యాప్తంగా 456 మంది ఓటర్ కోసం గ్రాడ్యుయేట్ అభ్యర్థులు నమోదు చేసుకొన్నారన్నారు. అందులో ఒకరు రోడ్డు ప్రమాదం లో మృత్యువాత పడగా మరొకరు అడ్రస్ సరిగా పొందుపరచక పోవడంతో ఆ స్లిప్ పంపిణికి నోచుకోలేదన్నారు. 454 ఓటర్ స్లిప్పు లను ఓటర్ లకు పంపిణి చేశామన్నారు.

హక్కులు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: బాలికల యొక్క హక్కులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ రమ్య సాయి పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ రోడ్డు వద్దగల ప్రభుత్వ బాలికల వసతి గృహంలో మండల న్యాయ విజ్ఞాన సదస్సుతోపాటు, అంతరాజతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలు న్యాయవ్యవస్థ పై పూర్తి అవగాహన కల్పించుకున్నప్పుడే, అందరికీ భద్రత ఏర్పడుతుందని తెలిపారు. హాస్టల్ వార్డెన్ తో పాటు అధిక సంఖ్యలో విద్యార్థినీలు పాల్గొన్నారు.

పేదలకు వరం ఎన్టీఆర్ అన్నా క్యాంటీన్

విశాలాంధ్ర-పెనుకొండ: నగర పంచాయతీ పరిధిలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి సవిత తన సొంత ఖర్చులతో 25వ రోజుల నుండి 5 రూపాయలకే అన్న క్యాంటీన్ వద్ద మంచి రుచికరమైన భోజనాన్ని ఏర్పాటు చేశారు. ఆమెతో పాటుగా త్రివేంద్ర , మారుతి, ప్రసాద్, వాసుదేవ రెడ్డి, సుబ్రహ్మణ్యం, సూర్యనారాయణ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ధరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర-బత్తలపల్లి: గురుకుల పాతశాలలో చదువుకోవడానికి విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని స్థానిక మహాత్మా జ్యోతిరావు పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయ ప్రిన్సిపాల్ సత్యనారాయణ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బత్తలపల్లిలోని పాతశాలకు ప్రభుత్వం ఐదో తరగతి ప్రవేశం కోసం 80 సీట్లు కేటాయించిందని అర్హులైన అన్ని కేటగిరీలకు చెందిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకునే విద్యార్థులు రెండేళ్ల పాటు ప్రభుత్వం గుర్తింపు పొందిన పాతశాలలో చదివి ఉండాలన్నారు. కావున ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బిసి, ఓసి, వికలాంగులందరూ దరఖాస్తు చేసుకునే సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అభివృద్ధికి మారుపేరు సీఎం జగన్

విశాలాంధ్ర-నల్లచెరువు రూరల్: అభివృద్ధికు మారుపేరు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిఅని కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పీవీ. సిద్దారెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని నల్లచెరువు 1. 2తవలంమర్రి, ఉబిచెర్ల, కే. పూలకుంట, యర్రగుంటపల్లి, ఓరువాయి సచివాలయాల పరిధిలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి అదేశా నుసారం పట్టబద్రులు, ఉపాధ్యాయ శాసన మండలి అభ్యర్థులు రామచంద్రా రెడ్డి, వెన్న పుస రవీంద్రారెడ్డికి మొదటిప్రాధాన్యత ఓటు వేసి అధ్యథిక భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఎటువంటి భేదాలు లేకుండా అర్హులైన ప్రతిఒక్కరికి ఇంటివద్దకే పథకాలు అందిస్తున్న ఘనత మన ప్రభుత్వందని, మరిన్ని సంక్షేమ పథకాలు అందాలంటే వైకాపా అభ్యర్థులకు ఓటు వెయ్యాలని పేర్కొన్నారు. ఎంపీపీ రమణారెడ్డి, వైస్ఎంపీపీ నారయణ స్వామి, సింగల్ విండోప్రెసిడెంట్ జయచంద్రారెడ్డి, పాలపాటి దీన్ని ఆలయ కమిటీచైర్మన్ భాస్కర్ రెడ్డి, మాజీ చైర్మన్ యనమల ఆనంద్ రెడ్డి, జిల్లా కార్యదర్శి లక్ష్మీపతి యాదవ్, బట్టి హైదర్వలి, లోటరీ మౌలాలి, సర్పంచులు సమీవుళ్ళ, రమణా రెడ్డి, స్వర్ణలత, యూసుఫ్, ఎంపీటిసిలు భాస్కర్ రెడ్డి, గృహసారథులు, జే.సి.ఎస్ మండల ఇంచార్జిలు, సచివాలయ కన్వీనర్లు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తులు తదితరులు పాల్గొన్నారు.

భారీగా కర్ణాటక మద్యం స్వాధీనం

కారు సీజ్,ఒకరు అరెస్టు.. పరారీలో ఇద్దరు నిందితులు

విశాలాంధ్ర-గోరంట్ల: కర్ణాటక ప్రాంతంలోని అక్రమంగా ఓమ్ని కారులో భారీగా మద్యం తరలిస్తుండగా స్వాధీనం చేసుకొని, కారు సీజ్ చేసి నిందితుడుని అరెస్ట్ చేసినట్లు సీఐ సుబ్బరాయుడు తెలిపారు. అలాగే 08 వ తేదీ 8.30 గంటల సమయంలో శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ రాహుల్ దేవ్ సింగ్ ఆదేశాల మేరకు, పెనుకొండ సబ్ డివిజినల్ పోలీసు ఆఫీసర్ జి. హుసేన్ పీరా ఆధ్వర్యములో రాబడిన సమాచారం మేరకు గోరంట్ల సిఐ ఏం. సుబ్బరాయుడు మరియు సిబ్బంది ఏఆర్ ఎస్ఐ సత్యనారాయణ నాయక్, హెడ్ కానిస్టేబుల్ భాస్కర్, కానిస్టేబుల్ లు మంజు, కరుణాకర్ రెడ్డి, రమణ, రమేశ్ లతో పాటు మండలము లోని కోరేవాండ్లపల్లి గ్రామము దగ్గర గోరంట్ల కదిరి రోడ్డులో, జే ఆర్ మురళీకృష్ణ(26) తండ్రి రామచంద్రప్ప బండొల్ల పల్లి గ్రామము, బాగేపల్లి తాలూకా, చిక్కబళ్లాపుర జిల్లా కర్ణాటక స్టేట్ ను అరెస్టు చేసి, అతనివద్దనుండి 60 కేసులు (5,760 పాకెట్లు) హైవాట్స్ చీర్స విస్కీ (90 ఏం ఎల్ టెట్రా పాకెట్లు) ను, బాగేపల్లి టౌన్ నుండి ఒడిసి మండలము కొండకమర్ల గ్రామముకు రవాణా చేస్తున్న ఏపి .21.ఎన్ .9923 నంబరు గల ఓంనీ కారును స్వాధీనం చేసుకొని, గోరంట్ల పోలీస్ స్టేషన్ క్రైమ్ నెంబర్ 79/2023 యూ/ఎస్ 34 (ఏఏ పి ఎక్సైజ్ ఆక్ట్ కేసుగా నమోదు చేసి ముద్దాయిను రాజశ్రీ పెనుకొండ వారి కోర్టు నందు హాజరుపరచగా అతనికి రిమాండ్ మంజూరు చేయడం జరిగిందన్నారు. సదరు కేసులో ఉన్న మరో ఇద్దరు ముద్దాయిలు భరత్, తండ్రీ నారాయణప్ప మరియు మూర్తి ఇద్దరిదీ జూలా పాల్లే బాగేపల్లి తాలూకా, చిక్కబళ్లాపుర జిల్లా కర్ణాటక స్టేట్ అను వారు పరారీ లో ఉన్నట్లు వెల్లడించారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి తరపున విస్తృత ప్రచారం

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ నగర పంచాయతీ పరిధిలోని 15వ వార్డు 16వ వార్డు 17వ వార్డు నందు బుధవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవిత ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ బలపరిచిన భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ని గెలిపించాలని కోరుతూ పట్టుభద్రులను ఇంటింటికి వెళ్లి కలసి ఓట్లను అభ్యర్థించారు. రామ్ గోపాల్ రెడ్డి అభ్యర్థిత్వం ప్రక్కన 1 ఒకటి సంఖ్యను ప్రాధాన్యత ఓటుగా వేయాలని అభ్యర్థించారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గెలవడం వలన రాజకీయ పోరాటం పేద ప్రజల పట్ల మండలి లో తమ యొక్క వానిని వినిపించటానికి కృషి చేస్తారని, వైఎస్ఆర్సిపి ప్రభుత్వం చేస్తున్న అకృత్యాలను ఎండగట్టడానికి మోసపూరితమైన వాగ్దానాలు చేసి ప్రజలను మోసం చేసిన వాటిని ఎండగట్టటానికి తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ యాదవ్, సూర్యనారాయణ, సుబ్రహ్మణ్యం, ప్రసాద్, త్రివేంద్ర, వాసుదేవ రెడ్డి, మారుతి, తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

విస్తృతంగా ప్రచారం

విశాలాంధ్ర - హిందూపురం : ఈనెల 13న జరుగు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి రామచంద్రారెడ్డికి తమ అమూల్యమైన ఓట్లను వేసి గెలిపించాలని, పలు పాతశాలలోను, కళాశాలలలోను, హిందూపురం మున్సిపల్ వైస్ చైర్మన్ బలరాం రెడ్డి తోపాటు పార్టీ నాయకులు గెలుపు కోసం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.